క్లుప్తంగా

ఆలేరులో డీలక్స్ బస్సులు ఆపాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్షం నాయకులు

ఆలేరురూరల్ : ఆలేరులో డీలక్స్ బస్సులు ఆపాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, ఆలేరు అఖిలపక్షం కో కన్వీనర్ ఎండీ సలీం అన్నారు. మంగళవారం వరంగల్ బస్ డిపో అధికారి భానుప్రకాష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరులో డీలక్స్ బస్సులు నిలిపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఆలేరు ప్రయాణ ప్రాంగణానికి రాకుండా బైపాస్ మీదుగా ఆర్టీసీ బస్సులు వెళ్తుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హైద్రాబాద్, వరంగల్ వైపు ప్రయాణించే అత్యధిక ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు ఆలేరు స్టేషన్‌కు రాకుండానే నేరుగా బైపాస్ మీదుగా రాకపోకలు కొనసాగిస్తుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డీలక్స్ బస్సులు ఆలేరు బస్టేషన్‌లో ఆపే విధంగా చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బందెల సుభాష్, పాశికంటి శ్రీనివాస్, చిమ్మి ఆనంద్, సిద్దులు, జూకంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్‌పేటలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు దేవేంద్ర, ఉపేందర్, రామరాజు, మధుకర్, శాంతికుమార్, లక్ష్మీనారాయణ, శంకర్, అశోక్, భాస్కర్, ధన్వంతరి, సుధీర్, రాణి, రాజేశ్వరి, రమాదేవి, మంజుల, కవిత పాల్గొన్నారు.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

చౌటుప్పల్ : గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించా శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గోమాతను జాతీయ జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ బాలకృష్ణ గురుస్వామి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర బుధవారం పట్టణ కేంద్రానికి చేరుతుందన్నారు. అయ్యప్ప మాలధారులు, భక్తులు, స్థానికులు యాత్రకు ఘన స్వాగతం పలికి మద్దతు తెలపాలన్నారు.

పండ్లు, దుప్పట్లు పంపిణీ



వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో ఉన్న సహృదయ వృద్ధాశ్రమంలో కౌన్సిలర్ జనగాం కవిత నర్సింహచారి ఆధ్వర్యంలో జనగాం భావన జయంతిని పురస్కరించుకుని మంగళవారం పండ్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, నాయకులు రాళ్లబండి కృష్ణాచారి, ఎంగిలి లక్ష్మణ్, మాణిక్యం రెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడి పూజ



పడిని వెలిగిస్తున్న అయ్యప్ప మాలధారులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి-శిల్ప దంపతుల ఆధ్వర్యంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజను కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఎన్‌వీడీ గురుస్వామి, ఎడ్ల కృష్ణారెడ్డి, రుద్రాల శ్రీరాములు, పానకాల నర్సింగరావు,గట్టు బాల్‌రెడ్డి, గోదుమల భద్రప్ప, డిల్లి ప్రమోదర్‌రెడ్డి, మండల ఉదయ్, తాటిపాముల నర్సింహ, రాపోలు వెంకన్న, మండల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో సభ్యత్వం ఇవ్వాలి

రామన్నపేట: రామన్నపేట వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్)లో నూతన రైతులకు సభ్యత్వం కల్పించాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య మంగళవారం పీఏసీఎస్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కల్లూరి నాగేష్, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, రషీద్, కొమ్ము అంజయ్య, గుండాల భిక్షం, ఆపప సురేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ గంగాధర్



యాదగిరిగుట్టరూరల్ : దాతర్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్



ఆత్మకూరు(ఎం) : ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న అధికారులు

యాదగిరిగుట్ట రూరల్: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గంగాధర్ ఆదేశించారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి, మధిర గ్రామమైన గొల్లగుడిసెలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. తప్పులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఉండాలన్నారు. భూ సంబంధిత డాక్యుమెంట్లు ఇతర వివరాలు నమోదు చేసే సమయాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. లబ్ధిదారుల సందేహాలను నివృత్తి చేస్తూ వివరాలను తీసుకోవాలన్నారు. నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సలీం, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరుపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. తప్పులు లేకుండా పారదర్శకంగా సర్వే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్, సూపరింటెండెంట్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి,ఎంపీవో శ్రీమాలిని పాల్గొన్నారు.

మోత్కూరు : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మోత్కూరు మండల స్పెషల్ ఆఫీసర్ పి.యాదయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పాడిచేడు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం వివరాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజీ ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, వంగాల సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ కప్పా వెంకటేశం పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. మంగళవారం మండల కేంద్రంలో జరుతున్న సర్వే తీరును ఎంపీడీఓ రాములు నాయక్, ఎంపీఓ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి పరిశీలించారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె



మాట్లాడుతున్న గడ్డం వెంకటేష్

భువనగిరిటౌన్: కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె మంగళవారం 15వ రోజుకు చేరుకుంది. వారికి డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఉద్యోగులను రెగ్యులర్ చేసి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కే రియాజ్, ఎండీ సాజిద్, నిహాల్, అజయ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీసౌజన్య అన్నారు. మంగళవారం ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాంబశివ, రుద్రగిరి, యాదగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాండు, తిరుపతి, గార్జున, సుద్దాల భారతి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 4న వెస్ట్ టు వెల్త్

భువనగిరి: భువనగిరిలో వచ్చే నెల 4న వెస్ట్ టు వెల్త్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎన్జీసీ (నేషనల్ గ్రీన్ కార్ప్స్) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భువనగిరి పట్టణ శివారులోని వెన్నెల కళాశాలలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎగ్జిబిట్స్‌ను తీసుకవచ్చేందుకు 60 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను ఎంపిక చేశారు. ఒక్కో పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు, ఒక గైడ్ టీచర్ ఎగ్జిబిట్స్‌తో హాజరుకావాలని డీఈఓ సత్యనారాయణ మంగళవారం తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



భువనగిరి : కేక్ కట్ చేస్తున్న సామాజిక ఉద్యమ నాయకులు



రామన్నపేట : కృష్ణవేణి హైస్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో మంగళవారం సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు బట్టు రామచంద్రయ్య, ఇటుకల దేవేందర్, , మైసయ్య, శివలింగం,దర్గాయి హరిప్రసాద్, వనం రాజు,కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో..

పట్టణంలోని బంజారాహీల్స్‌లో జాయ్ టూది వరల్డ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పాస్టర్ పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎస్సీ ఉపకులాల రాష్ట్ర కన్వీనర్ పశుపతి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వాస నర్సింహ , హమీద్ పాష, సరోజనారెడ్డి పాల్గొన్నారు.

క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని జంగంపల్లి గ్రామంలో పాస్టర్ హేమలత జాన్ జహంగీర్ ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి హైస్కూల్‌లో..

రామన్నపేట : మండలకేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో మంగళవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. క్రిస్మస్‌ట్రీని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెరియార్ ఆశయసాధనకు కృషి చేయాలి



పెరియార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పెరియార్ ఆశయసాధనకు కృషి చేయాలి దళిత గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్, పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కో ఆర్డినేటర్ సురుపంగ శివలింగం అన్నారు. పెరియార్ రామస్వామి వర్ధంతి పట్టణంలోని నాలెడ్జ్ సెంటర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పెరియార్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, ఇటుకల దేవేందర్, దుబ్బ రామకష్ణ, బుగ్గ మైసయ్య, వనం రాజు, బొడ్డు కృష్ణ, చిలివేరు రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీల కూలిరేట్ల జీఓను విడుదల చేయాలి



సమ్మె నోటీసు ఇస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్లకు సంబంధించిన జీఓను విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్ల జీఓ ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సివిల్ సప్లయ్ డీఎం జగదీశ్ కుమార్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, కార్యదర్శి గౌరవంతుల శ్రీనివాస్, కృష్ణ, రాములు, శ్రీను పాల్గొన్నారు.

మహా సభలను విజయవంతం చేయాలి



పోస్టర్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28నుంచి 30వరకు నిర్వహించనున్న యూటీఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహా సభలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి, కొణతం శ్రీనువాస్, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ జూకంటి కరుణాకర్, ఉపాధ్యాయ సంఘం నాయకులు కట్టా రమేష్, డి. వెంకన్న, మిర్యాల దామోదర్, దొడ్డి రవి, దర్శనం వెంకన్న, మండల శాఖ అధ్యక్షుడు అరూరు ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు వెలిమినేటి సోమయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన న్యాయవాదులు

భువనగిరిటౌన్ : పట్టణానికి చెందిన పలు వురు న్యాయవాదులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. మంత్రిని కలిసిన వారిలో ప్రముఖ న్యాయవాది తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, సీనియర్ న్యాయవాది నాగారం అంజయ్య, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, తెలంగాణ రాష్ట్ర మాదిగ న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షులు ఏర్పుల వీరేశం, మల్లేశ్, ఆశీర్వాదం, ఆనంద్ కుమార్, మైదం జైపాల్ తదితరులు ఉన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

మోత్కూరు : బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని మోత్కూరు బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. 1వ బూత్ అధ్యక్షుడిగా జినుకల దశరథ, 4వ బూత్ అధ్యక్షురాలిగా చాడ మంజుల, 5వ బూత్ అధ్యక్షుడిగా మాది శ్రీనివాస్, 11వ బూత్ అధ్యక్షుడిగా కందుకూరి ప్ర కాష్, 13వ బూత్ అధ్యక్షుడిగా వనం అంజి, 19వ బూత్ అధ్యక్షుడిగా తీగల శ్రీధర్ గౌడ్ ఎన్నికయ్యారు. సమావేశంలో గౌరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు



భువనగిరి : విద్యుత్ దీపాలతో అలంకరించిన మన్నా చర్చి



మోటకొండూర్ : సికిందర్‌నగర్‌లో..

దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి



భువనగిరిటౌన్ : అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న నాయకులు



మోత్కూరు : అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నల జెండాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బందెల ఎల్లయ్య,వనం రాజు, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు దిడ్డికాడి మైసయ్య,వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, చింతల శివ, మాటూరి కవిత, బండారి బాలమణి పాల్గొన్నారు.

మోత్కూరు : అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, పీఏసీఎస్ డైరెక్టర్ తలపల్లి స్వామి, ఉపాధ్యక్షుడు అన్నెపు నర్సింహ, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య, కోమటి జనార్దన్, మెంట నర్సింహ, కూరెళ్ల శ్రీరాములు, బాలెంల మధు, బందెల రవి, మెంట నగేష్, ఎండీ.ఖాజా, నోముల రమేష్, జంగ నాగయ్య, పురుగుల యాదయ్య, అన్నెపు నర్సింహ, శ్రీకాంత్‌రెడ్డి, పవన్, సూరారం నవీన్, పావిరాల రాంబాబు, సంతోష్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

డాక్టర్ బీ ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తక్షణమే తొలగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పానుగుల్ల రమేష్, కురుమేటి యాదయ్య, మామిడి కృష్ణ, మెతుకు అంజయ్య, నర్సింహ పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

రామన్నపేట : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేయాలని యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టె సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పున్న అమరేందర్, మండల ఉపాధ్యక్షుడు కల్లూరి శివ, రాహుల్, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్ వనం చంద్రశేఖర్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, గురుకు శివ, బొడ్డు శంకరయ్య, బొడ్డుపల్లి లింగయ్య బషీరుద్దొలా, అజార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు



గోదాదేవిని ఆరాధిస్తున్న మహిళలు

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం 9వ రోజు కావడంతో గోదాదేవిని అలంకరించి, ఉత్తర భాగంలోని హాల్‌లో అధిష్ఠించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అమ్మవారికి ఇష్టమైన 9వ పాశురాన్ని అర్చకులు వినిపించారు.అదేవిధంగా శ్రీఆంజనేయస్వామికి మంగళవారం ఆకుపూజను విశేషంగా నిర్వహించారు. ప్రధానాలయంతో పాటు విష్ణు పుష్కరిణి వద్ద, పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని సింధూరం, పాలతో అభిషేకించారు. అనంతరం తమలపాకులతో అర్చించారు. హనుమంతుడికి ఇష్టమైన నైవేద్యం సమర్పించి, భక్తులకు ప్రసాదంగా అందజేశారు. ఇక.. ప్రధానాలయంలో నిత్య పూజలు సంప్రదాయంగా కొనసాగాయి. శ్రీసుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవం జరిపించి, సాయంత్రం వెండి జోడు సేవలు వంటి పూజలు నిర్వహించారు.

ఉపాధి పనులపై ప్రజావేదిక



ప్రజా వేదికలో పాల్గొన్న అదనపు డీఆర్‌డీఓ సురేష్

ఆత్మకూరు(ఎం): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై చేపట్టిన సామాజిక తనిఖీల నివేదికలపై మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం ప్రజావేదికను నిర్వహించారు. జిల్లా అదనపు డీఆర్‌డీఓ జి.సురేష్ సమక్షంలో 2023–24లో ఈజీఎస్ కింద చేపట్టిన పనులపై చేపట్టిన తనిఖీల నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రాములు నాయక్, అసిస్టెంట్ విజిలెన్స్ జిల్లా అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఆదిత్య, ఎంపీఓ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ బి. రమేష్, ఎస్ఆర్‌పీ గంగరాజు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఏసీపీ మధుసూదన్ రెడ్డి

చౌటుప్పల్ : ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఏసీపీ పి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దొంగతనాలు, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల మోసాలపై వగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు, కాల్స్‌కు స్పందించొద్దన్నారు. ఇళ్లు విడిచి ఊరికి వెళ్తే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మన్మథకుమార్, ఎస్ఐ యాదవరెడ్డి, షీ టీం డివిజన్ ఇన్‌చార్జ్ రవీందర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలి

ఆత్మకూరు(ఎం): శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని డీసీపీ రాజేష్‌చంద్ర సూచించారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం నూతనంగా వచ్చిన పోలీస్ కానిస్టేబుళ్లతో సమావేశమయ్యారు. స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. మండల కేంద్రంలో చర్చిని సందర్శించారు. ఆయన వెంట ఎస్ఐ కృష్ణయ్యతో పాటు సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

స్థలం కేటాయించాలని వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో భవాని యూత్ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ యూత్ సభ్యులు మంగళవారం ము న్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ , యూత్ ప్రతినిధులు బొబ్బిళ్ల సుభాష్, మహేందర్, వరగంటి రాజేందర్, శ్రీశైలం పాల్గొన్నారు.

జమ్ము శంకరయ్యకు నివాళి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దంతూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జమ్ము శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం జమ్ము శంకరయ్య మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. సామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దోటి కుమార్, చిన్న ఈదయ్య, చింతల శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు గోరుకంటి రవీందర్ పాల్గొన్నారు.

గీత పనివారల సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట : గీత పనివారల సమస్యలు పరిష్కరించాలని గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం జరిగిన గీత పనివారల సంఘం మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు వెంకటయ్య, బాలగోని మల్లయ్య, వెంకటేశం, నర్సింహ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని వినతి

రామన్నపేట : మండలంలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ రామన్నపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు ఏటెల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు కుకుడాల మహేందర్‌రెడ్డి, కొండ మల్లేశం, ఎండీ గౌస్,, యాదయ్య, బత్తుల గణేష్, అర్షద్‌బేగ్, ముత్యాల రమేష్, నర్సింహ, నడిగోటి నాగేష్, పాల్గొన్నారు.

నిందితుడికి రిమాండ్

వలిగొండ: మండల కేంద్రానికి చెందిన క్లోం శ్రీను ఇటీవల ఓ వ్యక్తిపై పలుమార్లు బెదిరింపులకు పాల్పడడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు గతంలో కేసు నమోదు చేశారు. సదరు వ్యక్తి పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతుండడంతో మంగళవారం తొర్రూర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. రామన్నపేట జడ్జి ఎదుట హాజరు పర్చి వారి ఆదేశాల మేరకు నల్లగొండ జైలుకు తరలించినట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

ఉత్సవ విగ్రహాలు బహూకరణ

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని తిరుమలనాథ స్వామి ఆలయానికి సికింద్రాబాద్ కవాడిగూడకు చెందిన పులిపాటి సుధాకర్ దంపతులు మంగళవారం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనరసింహ చార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, రామచంద్రయ్య గుప్త, జమాలోద్దీన్, బూడిద సాయి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : దివంగత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతిని పురస్కరించుకుని బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

భువనగిరి : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన చానల్ ద్వారా కుట్రపూరితంగా మాజీ ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కమిటీ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీమోద్దీన్, దిడ్డికాడి భగత్, నాయకులు బబ్లూ, ఇస్మాయిల్, శివకుమార్, సుభాష్, నితీష్ పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

వలిగొండ : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కించపరిచే విధంగా ఓ ఛానల్‌లో అసత్య ప్రచారం చేయడాన్ని ఖండిస్తూ ఆ చానల్‌పై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎస్సై యుగంధర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, ఎడ్ల నిరంజన్ రెడ్డి, డేగల పాండరి, మారయ్య, సతీష్, పలుసం రాజు, ఎండి అఫ్రోజ్, బాల కృష్ణా రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.